అతని నుండి
ఏమాశించి
ఆమె అతనికి
సహాయం చేసింది?

డా॥ ఎ. సుబ్బారావ్ కథ

# వెన్నెల కురిసిన రాత్రి

"దాని సంగతికేంగాని తెలుపురంగుపిల్ల ఎంతబాగుందో చెప్పుగురూ'' అన్నాడు రాజు.

"అంతేనా? నేను చెప్పినది నమ్మతా?'' అని తిరిగి ప్రశ్నించేడు రావ్.

"అఫ్‌కోర్స్ నేను నమ్మను'' అని రాజు అంటుండగా అమీర్, దాసులోపలికి వచ్చి సర్దుకున్నారు.

"ఏమిటి నమ్మవు రాజూ?'' అనడిగేడు అమీర్.

రాజు రావువైపు చూసేడు. సమాధానం చెప్పనా? వద్దా? అని సమాధానం చెప్పకుండా రావు పేకముక్కలుతీసి పంచనారంభించేడు. ముక్కలు చేతిలోనికి తీసుకుంటూ, "రావు ఒక రమ్యమైన సంఘటన చెప్పేడులే, దానిని నమ్మమంటాడు'' అన్నాడు రాజు తిరిగి.

"నోబిడ్'' అన్నాడు రావు.


"నోబిడ్'' అన్నాడు రాజు.

"నోబిడ్'' అన్నాడు అమీర్.

నోబిడ్'' అని దాసు ముక్కల్ని క్రిందపడేసి రావు వైపు తిరిగి, "చెప్పండి రావుగారూ, మేమూ వింటాం'' అన్నాడు. దాసుకి తతిమ్మా ముగ్గురితో ఈ మధ్యనే పరిచయం అయింది.

"తప్పుతుతదా మరి కానియ్'' అన్నాడు అమీర్ చిరునవ్వు చిందిస్తూ.

ఒకసారి ఇటలీకి కాన్ఫరెన్స్‌కి వెళ్ళేటప్పుడు పేరిస్‌లో దిగేను. అక్కడనుంచి నీస్ వచ్చి మిలాన్ చేరుకుండాయని ప్లాన్. ట్రెయిన్‌లో ప్రయాణం చేయాలని నిశ్చయించుకున్నాను. మీకు తెలిసే ఉంటుంది.



ఫేరిస్ నుంచి లియేన్‌కు ఒక అత్యద్భుతమైన సూపర్‌ఫాస్ట్ ట్రెయిన్ ఉందని అది సాయంత్రం 4.00 గంటలకి ఫేరిస్‌లో బయలుదేరి రాత్రి 10.00 గంటలకి లియేనీ చేరుతుంది. ఆ ట్రెయిన్‌లో ప్రయాణం చేస్తుంటే నాప్రక్క సీట్లో ఒక ఫ్రెంచ్ యువతి కూర్చుని ఉంది'' అని ఆగేదు రావు.

''ఏమాత్రం వయస్సు ఉంటుందేమిటి ? బాగుందా బాగుండకపోవడమేమిటిలే? లోకట్ డ్రస్‌లో ఉందా?'' అనడిగేడు అమీర్.

''నన్ను చెప్పనిస్తే అవన్నీ తెలుస్తాయి. ఆమె వయస్సు దాదాపు 30–32 ఉంటుంది. యూరోపియన్ల తెలుపు డ్రెస్ మీద కోటు వేసుకుంది. బాగుందా? లేదా? అన్నది. ఒక్కొక్క మనిషిని బట్టీ మారుతూ ంటుందికదా, బాగుందనే చెప్పాలి. ట్రెయిన్ కదిలిన దగ్గరనుంచి ఏదో థీసిస్ తీసి తప్పుల్ని దిద్దుతుంది. బయట ఉన్న సీనరీని, బోగీలో ఉన్న మిగతా జనాభాని మార్చిమార్చి చూస్తూ రెండుగంటలు గడిపేను. బయట చీకటి పడింది. ఇహ బయటచూడడానికి ఏమీ కనిపించక పోవడంతో, ఆమె చేస్తున్న పనిని పరీక్షించసాగేను. ఇంతలో బేరర్ వచ్చి ''డిన్నర్ కావాలా?'' అనడిగితే, ఆమె వైన్‌కి మాత్రం ఆర్డరిచ్చి, చేతి సంచీలోంచి సేండ్‌విచ్ తీసి భోజనం కానిచ్చింది. నేను తినడం పూర్తయేసరికి 7.30 అయింది. ఆమెతో మాట్లాడదామని ఉంది, కాని ఆమె అవకాశం ఇవ్వడంలేదు. తనపనిని తను చకచకా చేసుకుని ఆఖరుకి 8.30 కాబాలు పుస్తకాన్ని లోపలికి పెట్టింది'' అని కథని ఆపి లోపలకి వెళ్ళేడు రావు.

''గురూ, మనవాడు గ్రంథ సాంగుడే, ఇదివరలో దీనిగురించి మనకి చెప్పలేదే'' అన్నాడు అమీర్.

''మీరు సొంతం వినకుండా అలా అనడం ఏం బాగాలేదు'' అన్నాడు తీవ్రంగా ''కోపంతెచ్చుకోకు, ఊ కానీయ్'' అన్నాడు అమీర్ రావుని శాంతపరుస్తూ.

''మెల్లిగా సంభాషణ లోనికి దింపేను. ఆమె కెనడాలో ఎమ్.ఎస్ చేసి వచ్చేక లయేన్‌లో ఇంజనీరుగా పనిచేస్తోందని చెప్పింది. నేనూహించినట్టుగా అదొక ఎమ్.ఎస్ థీసిస్సు. ఫ్రాన్స్‌లో ఆచారవ్యవహారాలు, ఉద్యోగవేతనాలు వగైరా గురించి చాలా చెప్పేక నా గురించి అడిగితే చెప్పేను నీస్ వెళ్తున్నానని''

''ఈ ట్రెయిన్ లయేన్‌కి రాత్రి 10.00కి చేరుతుంది. మీకు తెల్లవారుజామున రెండుకిగాని బండిలేదు'' అందామె.

''అవును'' అని సమాధానం చెప్పేను నేను.

''లయేన్‌లో చూడడానికి చాలా ఉన్నాయి. ఇంతవరకూ వచ్చేరుకాబట్టీ ఒక పూట లయేన్‌లో ఆగి, ముఖ్యమైనవి చూసి రేపు సాయంకాలం నీస్ వెళ్ళండి'' అంది ఆమె.

''లాభంలేదు. నా ప్రోగ్రాం అంతా నిశ్చయమై పోయింది. అక్కడ కాన్ఫరెన్స్‌కి అందుకోవాలంటే ఇది కుదరదు అన్నాను.

''అయ్యో!'' అని కాస్సేపు విచారపడి ట్రెయిన్ లయేనీ స్టేషన్‌లోనికి చేరబోతుంటే,

''మీకు అభ్యంతరం లేకపోతే రెండుగంటల్లో లయేన్‌లో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలు మీకు చూపిస్తాను. మీకు పెద్దలగేజీ లేదుకదా?'' అనడిగింది. రావ్ అందరి

వంకా చూసేడు.

"ఏ రొట్టె విరిగి నేతిలో పడిందనుకుని సరే, అవి ఉంటావు వెంటనే" అన్నాడు అమీర్.

"అక్కడే నువ్వు పొరపడ్డావు. ఆ క్షణంలో నాలో ఉదయించిన ప్రశ్నలు' ఈమె నేనంటే ఇంటరెస్ట్ ఎందుకు చూపిస్తోంది? ఊరు చూపిస్తానని నన్ను ఎక్కడికైనా తీసుకెళ్ళి తెలిసినవాళ్ళతో చితకబాదిస్తుందా?" అయినా మేకపోతు గాంభీర్యాన్ని వలకపోసి, 'అబ్బే! ఎందుకు, అనవసరంగా మీకా శ్రమ?" అన్నాను.

"నువ్వొట్టి అర్భకుడివి గురూ, లేకపోతే అలా ఎవరైనా ఆలోచిస్తారేమిటి?" అన్నాడు రాజు.

మరెలా ఆలోచిస్తారేమిటి?" అనడిగేడు రావ్.

"అంతకన్నా ఏ యువతైనా ఏం ఆహ్వానిస్తుంది? అందులో ఫ్రెంచ్ యువతి! పరిస్థితులని ఉపయోగించుకోకుండా పిరికి ఆలోచనలేమిటి?'? అనడిగేడు రాజు.

"దీనిలో శ్రమేముంది?" అని స్టేషన్‌లో పార్క్ చేసిన కారు తీసుకొచ్చింది. నేను పెట్రోలు పోయిస్తానన్నా ఒప్పుకోలేదు. కారుని చాకచక్యంగా నడుపుతూ రెండు మూడు ప్రదేశాలు చూపించేక, కారుని ఒకచోట ఆపి, "ఇక్కడ రోడ్లు ఇరుకుగా ఉంటాయి, నడుద్దాం" అంది. అనుకున్నంతా జరగబోతుందనుకుని, దిగి ఆమెతో బెరుకుగా నడక ప్రారంభించేను. సందుల్లోంచి నడుస్తుంటే కనిపిస్తున్న చర్చీలని ఇతర ముఖ్య ప్రదేశాలు చూపిస్తోంది. రోడ్డుమీద యువతీయువకులు జంటలు జంటలుగా, చెట్టాపట్టాలేసుకుని, అప్పుడప్పుడు ఆగి ముద్దులు పెట్టుకుంటూ కదిలి వెళ్తున్నారు. "కేబరే— కంట్రీవ్‌లు" వగైరా బోర్డులు ఉన్నాయి. మేము రోడ్డుమీద నడుస్తుంటే ఒకకారు వెనకాతల నుండి వేగంగా రావడం



## ప్రేమ

పార్క్‌లో నిర్మలతో అన్నాడు నిరంజన్—

"రాత్రి మా ఇంట్లో దొంగలు పడి నా యావదాస్తినీ దోచుకుపోయారు నిర్మలా! చిల్లిగవ్వ కూడా మిగల్చలేదు"

"పర్వాలేదు నిరంజన్, బాధపడకు! ఇప్పటినుండి నేన్నిన్ను ఒక అన్నగా ప్రేమిస్తూనే ఉంటాను" ఓదార్చింది నిర్మల.

-పి.సునీల్ (పెద్దకొట్టాల)

చూసి ఆమె నన్ను పేవ్‌మెంట్ మీదకి లాగింది.

'థాంక్స్' అన్నాను సిగ్గుపడి. అదొక పౌర్ణమి రాత్రి. పున్నమివెన్నెలలో ఆమె జామపండురంగులా మిలమిల మెరుస్తోంది. విచ్చుకున్న మందారంలా నవ్వింది ఆమె. మనసు వశం తప్పబోతుంటే తమాయించుకుని,

''మనం ఒక కప్పు కాఫీ తాగుదామా?'' అనడిగేను ధైర్యంచేసి.

''ష్యూర్'' అంది. రోడ్డు మీద నిలబడి కాఫీ త్రాగేం. నేను డబ్బు ఇవ్వబోతే, నాచేయిని పట్టుకుని, ''నువ్వు నా అతిథివి'' అని తనే డబ్బు తీసిఇచ్చింది. మరొక అరగంట తిరిగేక స్టేషన్‌లో నన్నువదిలి, కరచాలనం చేస్తూ, 'నీ యాత్ర సఫలంగా జరగాలి' అని వెళ్ళిపోయింది ఆమె. ఆమె పేరుగాని, ఎడ్రసుగాని నాకు తెలియదు. నా పేరైనా ఆమె అడగలేదు. స్టేషన్‌లోనికి నడిచి, రెస్ట్‌రూమ్‌లోనికి వెళ్ళి అద్దంలో చూసుకుంటే, నా ప్రతిబింబం నాకే పరమ వికృతంగా కనిపించింది. ఆమెగురించి, చెడుగా ఊహించినందుకు నన్ను నేనే చంపేసుకోవాలనిపించింది'' అని కథ ముగించేదు రావ్.

''రావ్ నిజం చెప్పడంలేదు. దీనిలో ఏదో తిరకాసుంది. ఆమె ఎందుకు అలా సహాయంచేస్తుంది? అసంభవం! నువ్వు ఆమెకి డబ్బు ఇచ్చి ఆ రెండు గంటలు జల్సా చేసి ఉంటావు. మేము ఏమైనా అనుకుంటామని అలా మార్చేవు. నేన్నమ్మను'' అన్నాడు అమీర్.

''అదే నేను అన్నది'' అన్నాడు రాజు వంతపలుకుతూ.

''ఏదైనా అలా జరిగిఉంటే ఈ సంఘటన గురించి మీకు ఎందుకు చెబుతాను?'' అనడిగేడు రావ్.

'మరి ఎందుకు ఆమె నువ్వంటే అంత ఇంటరెస్ట్ తీసుకుంది?'' అని పూరించేడు రాజు.

''మన మనస్సులో ఉన్నదానికి ఏదైనా వ్యతిరేకంగా జరిగితే మనం అది నిజమయినా నమ్మడానికి ఇష్టపడం. ఫ్రెంచ్ యువతి. రాత్రి అనగానే ఒకటే మన మనస్సులోనికి వెళ్తుంది. ఆమె గురించి మనకి ఏమీ వివరంగా తెలియకపోయినా, వాళ్ళ నైతిక విలువలమీద మనకి చిన్నచూపు, ప్రతి స్త్రీ అలాంటిదే అని నమ్మకం మనికి ఏదో లాభం ఉంటే కాని ఏ పనైనా చేయనిదశలో ఉన్న మనకి, ఆమె నిస్వార్థంగా నాకు సహాయం చేసిందంటే నమ్మలేకుండా ఉన్నారు. ఆమె దేశం చూడడానికి వచ్చినవాకు, నాలుగు ప్రదేశాలు చూపించాలని, ఫ్రాన్స్ అంటే నా మనస్సులో మంచి భావన ఉండిపోవాలని ఆమె అలా చేసింది'' అని సమాధానం చెప్పేడు రావ్.

''గురూ, ఆమె నిన్ను పేవ్‌మెంట్ మీదకి లాగినపుడు ఎలాంటి అనుభూతి కలిగింది?'? అనడిగేడు అమీర్.

''ఒక మనిషి ఇంకొక మనిషిని అపాయం నుంచి రక్షిస్తే ఎలాంటి అనుభూతి కలుగుతుందో అలాంటి అనుభూతి కలిగింది

నేను ఒక వేళ అసభ్యంగా ప్రవర్తించి ఉంటే, ఆమె ఊహలో నేను, నా దేశం ఎంత

క్రిందకి దిగజారుతాయో!'' అన్నాడు రావు విచారంగా.

రెండు రబ్బర్లు పూర్తయ్యేయి. రావ్, దాసులు లేచి ఇక నడక ప్రారంభించేరు. పౌర్ణమిరోజు చంద్రుడు ఎప్పటిలా వెలిగి పోతున్నాడు. ఆకాశం వైపు తనివి తీరా చూసేక.

''దాసూ నువ్వేమీ మాట్లాడటంలేదు. నీ ఉద్దేశమేమిటి?'' అనడిగాడు రావ్.

''ఇలాగే ఉందా పిండారబోసిన వెన్నెల నాడూ? నమ్ముతాను మాస్టారు.'' ''ఎదుటి మనిషిని నమ్ము'' అని మన పిల్లలకి చెప్పం పరికదా, ''ఎదుటి వ్యక్తి మోసం చేస్తాడు జాగ్రత్త'' అని వాళ్ళని పెడదారి పెడతాం మనం. అది విచారకరం'' అని సమాధాన చెప్పేడు దాసు.

చంద్రుడు వెన్నెలని కురిపిస్తూనే ఉన్నాడు.

*

